(నెట్‌డెస్క్): " ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ- ఐటి పరిశ్రమలో వలస విధాన సవాళ్లు" అంశంపై డల్లాస్‌లో మార్చి 21న శనివారం జరిగిన సదస్సు సందర్భంగా అమెరికాకు వలస వచ్చే వారికి న్యాయసలహాలు అందించే ప్రముఖ న్యాయవాది షీలా మూర్తి సామాజిక వర్గానికి చేరువ అయే విషయమై చేసిన ప్రసంగాన్ని ప్రముఖ ఎన్నారై వెబ్ పోర్టల్ 'ఏక్‌నజర్.కామ్' పోస్ట్ చేసింది. మారుతున్న ఆర్థిక పరిస్థితుల నెపథ్యంలో ఇక్కడకు వలస వచ్చేవారి సమస్యలు, ఐటి వృత్తి నిపుణుల ఆందోళనలకు పరిష్కారం కనుగొనేందుకు ఈ సదస్సును ఉద్దేశించారు. సుమారు 600 మంది ఐటి ఉద్యోగులు వారి యజమానులు కూడా హాజరై ఈ కార్యక్రమాన్ని భారీగా విజయవంతం చేశారు.

మూర్తి లా ఫర్మ్, మూర్తి.కామ్‌లకు సుశీలా మూర్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు. ఈ వెబ్‌సైట్ ప్రపంచంలో అతి విశ్వసనీయమైన ఇమ్మిగ్రేషన్ వెబ్ సైట్. హార్వర్డ్ నుంచి షీలా ఎల్.ఎల్.ఎం డిగ్రీ చేశారు. న్యూయార్క్, బాల్టిమోర్ నగరాల్లో పలు న్యాయ సంస్థలలో పని చేశాక స్వంత సంస్థను స్థాపించారు. పలు పత్రికలు మ్యాగజైన్లు, టివిలు ఆమెను తరచుగా ఇంటర్వ్యూ చేస్తాయి. పలు జాతీయ అంతర్జాతీయ పత్రికల్లో ఆమె వ్యాసాలు ప్రచురితమయ్యాయి.

ఏక్‌నజర్.కామ్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి ప్రసాద్ తోటకూర ప్రేక్షకులకు షీలామూర్తిని పరిచయం చేశారు. ఈ వెబ్‌సైట్ తరఫున జరిగిన పలు కార్యక్రమాలకు మద్దతు ఇచ్చిన ఆహూతులకు స్పాన్సరర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రవాస సామాజిక వర్గానికి విస్తృతంగా ప్రయోజనం చేకూర్చేందుకు వివిధరంగాలలో వర్గానికి సన్నిహితం అయే కార్యక్రమాలకు ఏక్‌నజర్.కామ్ కట్టుబడి ఉంటుందని ఆయన వక్కాణించారు. 'ఒబామా ఎఫెక్ట్'పై షీలామూర్తి అనర్గళంగా ఉపన్యసించారు. హెచ్-1, ఎల్ -1, బి-1, జీరో, గ్రీన్ కార్డ్ ఫైలింగ్ గురించి వివరంగా చెప్పారు. ప్రేక్షకుల పలు ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. విసా బదలీల సందర్భంగాను గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్ సందర్భంగాను గుణాత్మక స్థాయిని నిలబెట్టుకోవటంలో ఆందోళనలకు ఆమె సమాధానమిచ్చారు.

షీలామూర్తి వివరణలకు అక్కడ హాజరైన ఐటి వర్గాల వారు హర్షం వెలిబుచ్చారు. ఇమిగ్రేషన్ పట్ల ఆమె నిబద్ధను ప్రశంసిస్తూ ' స్టాండింగ్ ఓవేషన్' ఇచ్చారు.

ప్రసాద్ తోటకూర షీలామూర్తికి పుష్పగుచ్ఛాన్ని ఒక జ్ఞాపికను బహూకరించారు.

## మరిన్ని వార్తలు

- ఎన్నారై తోటకూర ఉదయ్ మృతి
- రైలు ప్రమాదంలో ఎన్నారై రాజీవ్ రెడ్డి మృతి
- ఎన్ఎటిఎస్ లోగో ఆవిష్కరణ
- అట్లాంటాలో ఆంధ్ర సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి
- 'ఫిల్మ్ తెలంగాణ-2009' గడువు మే 31
- గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై 'జిటిసిఎ' ఆందోళన
- కాలిఫోర్నియాలో మహాశివరాత్రి